
# నీతి దీపాలు

- సుంకర భాస్కరరావు

మనిషిలో ఆశ హీలియం గ్యాస్. ఆశల హీలియం గ్యాస్‌తో మనం ఎంత ఎత్తుకి వెళ్లిపోతామో చెప్పలేం. వాటిని ఆపే వాస్తవ దృష్టి సన్నని దారంలా వున్నాసరే, అదే గొప్ప నియంత్రణ. అదే గొప్ప అడ్డుకట్ట. ఆ దారం ఆధారం లేకపోతే? మనిషిలో మొలకెత్తే అందమైన ఆశలు, ఊహలు, కోరికలు మనసులోకి అందమైన అతిథులుగా ప్రవేశించక తప్పదు. వాటి సాంగత్యమే లేకపోతే, మనిషి ఫాంటసీ బర్డ్ స్వేచ్ఛావిహారం చేస్తూ ఎగిరేందుకు గగనసీమలే కరువైపోతాయి. ఆ పరిస్థితిలో మనిషి బ్రతుకు దుర్భరమే. బ్రతుకు మంటలు కూడా హిమగాలులుగా వీచేందుకు కావాలి అందమైన అతిథుల సహచర్యం.



గుప్పెడంత మనసులో అనంత ఆకాశ సామ్రాజ్యం. ఎన్నో ఊహలు. మరెన్నో ఆశలు. ఇంకెన్నో కోరికలు. కలల చూరు క్రింద నిలబడితే చాలు, అమృతపానం చెయ్యలేమా? కొత్త కొత్త కోరికలతో అప్పుడే పుట్టిన లేత రెక్కల బలం సాయంతో గగన సీమలని ఏలాలని ఎగరని మనసు ఉండదు. ఆశల చిన్నారి పక్షికి, తాను ఆకాశంలోకి ఇంకా ఇంకా పైపైకి ఎగిరిపోయే ప్రయత్నంలో తన రెక్కలింకా లేతవేనన్న గుర్తేరాదు.

ఆ కాలేజిలో ఇంగ్లీష్ లెక్చరర్‌గా ఆరోజే చేరాడు అమిత్. అందం నిర్వచనం మనిషి మనిషికీ మారటం సహజం. ఇతడి డ్రెస్సులే ఇతడికి అందం తెచ్చేయి అనుకుంది జువాలజీ లెక్చరర్ జాహ్నవి. తనకి పెళ్ళి కాకపోతే అమిత్‌కి తప్పక లైన్ వేసి వుందును అనుకుంది నలభై యేళ్ల మాధవి మనసు. అమిత్ మితభాషి.. అతడి అందం దానిలోనే దాగి వుంది అనుకుంది హిస్టరీ లెక్చరర్ హిమబిందు.

మొత్తం మీద అమిత్ అందంగానే వున్నాడు. అయితే ఈ అందం అమిత్‌లో ఎక్కడుందని కాసేపు ఆలోచించింది అపర్ణ. ఆమె కూడా ఇంగ్లీష్ లెక్చరరే. ఆమె అమిత్‌కి ఒక నెల మాత్రమే సీనియర్. హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ సుబ్బారావుగారు అమిత్‌ని పరిచయం చేసినప్పుడు అతడు అపర్ణని పరీక్షగా చూసాడు. అపర్ణకి కూడా అతడికి షేక్‌హ్యాండ్ ఇవ్వాలనిపించింది. ఆ స్పర్శ కోసం. కాని చూసేవాళ్ళకి బాగోదని సింపుల్‌గా నమస్కరించి ఊరుకుంది. అప్పుడు అమిత్ చూపుల్లో దాగిన తనపై ఇంటరెస్టుని అపర్ణ సులభంగా కనిపెట్టేసింది.

ఆ రోజు క్యాంటీన్‌లో అమిత్ ఒంటరిగా ఒక మూల కూర్చుని టిఫిన్ చేస్తున్నాడు. అపర్ణ వచ్చి ఆ టేబుల్ దగ్గరే నిలబడింది.

"మే ఐ సిట్ హియర్ మిస్టర్ అమిత్?" అపర్ణ నవ్వుతూ అడిగింది.

అమిత్ తల ఎత్తి ఒకసారి అపర్ణని నిస్సంకోచంగా, తనివితీరా చూసాడు. అలా చూస్తూనే వున్నాడు కాబట్టి అతడు వెంటనే జవాబు చెప్పలేదు.

"హలో అమిత్, మే ఐ సిట్ హియర్?" అపర్ణ మరోసారి గట్టిగా అడిగింది.

దాంతో అమిత్‌కి అపర్ణ సౌందర్య రసాస్వాదనలో కించిత్తు రసభంగం కలిగింది.

"ష్యూర్! ప్లీజ్ సిట్.. ఇట్స్ మై ప్లెజర్!" అన్నాడు అమిత్ తన ప్రపంచంలోంచి తేరుకొని.

నన్ను చూపుల్తోనే తినేస్తున్నావే అమిత్.. యు ఆర్ టూ ఫాస్ట్ అనుకుంది అపర్ణ. ఈ ఆలోచన ఆమెలో హీలియం గ్యాసుని నింపేసింది.

అపర్ణ కూర్చుంది అమిత్‌కి ఎదురుగా. అమిత్‌ని పరీక్షగా చూడసాగింది. ఇక్కడ తననెవరూ చూడటంలేదు. కాబట్టి తను అమిత్‌ని ఎలా చూసినా ఎవరూ ఏమీ అనుకొనే ప్రసక్తిలేదు. ఇదే అపర్ణ ధీమా.

"కూర్చోమన్నారు. కూర్చున్నాను. అంతేనా?" అపర్ణ అమిత్‌కి ఆరోజు మొదటి డే టెస్ట్ ప్రారంభించేసింది.

చాలా స్పీడ్‌గా వుందే అనుకున్నాడు అమిత్.

"నేను కూర్చోమనటం, లేదా మీరు కూర్చోవటం తప్పు కానప్పుడు ఈ 'అంతేనా'కి అర్థం ఏమిటి? అవి తప్పయితే, నాదొకటి మీదొకటి. ఈక్వల్ బ్యాలన్స్ కదా?" అన్నాడు అమిత్ రీజనింగ్ టచ్ ఇస్తూ. ఈ అమిత్ నా ట్రాక్‌లో పడుతున్నాడు, ఇక ఈ అపర్ణ గుప్పిటలో లేదా గుప్పెడంత ఈ గుండెల్లో ఇరుక్కుపోతాడు అనుకుంది అపర్ణ.

"తప్పులు తప్ప ఒప్పులు మాట్లాడరా తమరు?.. ఒక ఆడపిల్లని, అందులోనూ ఆకలితో మాడిపోతున్నదాన్ని ఇలా ఎదురుగా పెట్టుకొని తమరు మాత్రం ఒంటరిగా మెక్కుట.. న్యాయమా?" అంది అపర్ణ.

ఎంతో పరిచయం వున్నట్టుగా అపర్ణ ఇలా ఎందుకు మాట్లాడుతున్నదో అమిత్‌కి అర్థం కాలేదు ఒక క్షణం. ఇట్సాల్ రైట్.. ఓకె.. అనుకున్నాడు.

"అలా చూస్తారేంటి? ఇవాళ మీరు కొత్తగా ఉద్యోగంలో చేరారుగా! మరి నేను మీ డిపార్ట్‌మెంట్‌లో మీ కంటె ఓ నెల సీనియర్ లెక్చరర్‌ని. కాబట్టి ఈపూట మీరివ్వాలి నాకు పార్టీ. తొందరగా ఆర్డరివ్వండి. క్విక్ క్విక్..." అంది అపర్ణ చలాకీగా.

కళ్ళు చక్రాల్లా తిప్పుతూ అలా చనువుగా అడిగే అపర్ణ ఆ చొరవకి, ఆమె చలాకీదనానికి అమిత్ చాలా ముచ్చట పడ్డాడు.

"మీరు తినేవి నేనెలా ఆర్డరివ్వగలను? నేను ఇవా



ళేగా వచ్చాను, నాకెలా తెలుస్తాయి మీరేం తిండారో? ఆర్డర్ మీరే ఇచ్చుకోవడం మీకు శ్రేయస్కరం.'' అన్నాడు అమిత్ నవ్వుతూ.

"మీ తెలివి అమోఘం! ఎంత ముందు చూపు?'' అని నవ్వేసింది అపర్ణ.

"మీకింత అద్భుతమైన ఆలోచన రావటానికి కారణం ఏమిటో నేను తెలుసుకోవచ్చా?'' అన్నాడు అమిత్ ఆమెని పరీక్షగా చూస్తూ.

"ఏముంది? ఆర్డర్ నేనిచ్చుకుంటే బిల్లూ నేనే ఇచ్చుకోవాలిగా! ఈ మాత్రం తెలీదా నాకు?'' అంది అపర్ణ వచ్చే నవ్వుని ఆపుకుంటూ.

"నామీద మీకింత సదభిప్రాయం ఉన్నందుకు మీకు జోహార్లు! ఈ క్షణాన నా చేతిలో పూలమాల గాని ఉంటే దానితో తమర్ని సత్కరించకుండా ఉండలేనంత గౌరవం కలుగుతున్నది తమ మీద!'' అన్నాడు అమిత్. ఈ మాటలకి గలగలా నవ్వింది అపర్ణ. అబ్బ! ఎంత ఆశ, పూలమాల వేసేసే దగ్గరకే వచ్చేసావ్ అప్పుడే అనుకుంది అపర్ణ మనసులో.

అపర్ణ నవ్వు అమిత్‌కి నచ్చింది.

అలా మొదలయిన వాళ్ళ స్నేహం రోజురోజుకి ముదిరి కాస్త ముదర పాకంగా మారింది. ఒక రోజు అపర్ణ అమిత్‌కి ఒక ఆహ్వానం అందించింది.

"రేపు ఆదివారం. మీకు ప్రత్యేకమైన పనులు ఏవీ లేకపోతే, వున్నా అవి పాడయ్యేవి కాకపోతే, పాడయ్యేవి అయినా వాటి వునికిని మీరు మర్చిపోగలిగితే... రేపు ఉదయం మీరు మా ఇంటికి వస్తున్నారు. అంటే రమ్మని మీకు నేను ఆహ్వానం పలుకుతున్నాను.'' అంది అపర్ణ.

తన కళ్ళలో మెరిసే మెరుపు అపర్ణకి కనిపించగూడదని అనుకున్నాడు అమిత్. కాని అది ప్రజ్వలంగా వుండటంతో అపర్ణకి కనిపించేసింది.

"సండే నేను లేజీ. మీకోసం చేస్తా త్యాగం నా లేజీనేస్తాన్ని. మీకోసం చేస్తా దర్శనం మీ ఇంటిని. ఇంతకీ మీ ఇంట్లో నాకు దొరుకునది టీ యేనా? లేక బ్రేక్ ఫాస్ట్.. లంచ్.. డిన్నర్ వంటి మర్యాదలూనా?'' అన్నాడు అమిత్ ఫన్నీ ధోరణిలో.

"అవన్నియున్ లభించున్. నిశ్చయమ్. కానీ తమరు అవిమూడున్ అరగంట లోపలన్ ముగించవలయున్.'' అంది అపర్ణ.



## బుల్లితెరపై పెద్దతార

బాలతారగా సినీరంగానికి పరిచయమైన శ్రీదేవి విలక్షణమైన వ్యక్తిత్వం కలిగిన నటి. బోనీ కపూర్‌తో పెళ్లయ్యాక ఒక బిడ్డకు తల్లైన శ్రీదేవి సినీరంగానికి దూరమై సంసార జీవితంలో ఒదిగిపోయింది. అయిదేళ్ల విరామానంతరం బుల్లితెర వైపు దృష్టిసారిస్తోంది తార. సహారా టీవీ వారు నిర్మిస్తున్న సీరియల్‌లో ఆమె ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ఈ సీరియల్‌కి సంబంధించిన స్క్రిప్ట్ తయారైందిట. త్వరలో షూటింగ్ ప్రారంభం కాబోతోందిట. అన్నట్టు మరో అందాలతార కరిష్మా కూడా ఇందులో నటిస్తోంది. పెద్దతెరపై ఓ వెలుగు వెలిగిన ఈ తార తన టాలెంట్, గ్లామర్‌తో బుల్లితెర వీక్షకుల్ని కూడా అలరిస్తుందని అంతా అంటున్నారు. ఆమె అభిమానులు కోరుకుంటున్నది కూడా అదే!

"ఇది అన్యాయం. నేను బ్రేక్‌ఫాస్టే అరగంటలో ఫినిష్ చెయ్యలేను. ఇక అవి అన్నీనా? నావల్ల కాదు, నమస్కారమ్." అన్నాడు అమిత్.

"కంగారు పడకండి. మీరు ఫినిష్ చేసేదాకా మీతో నేనూ తింటూ వుంటాగా. డోంట్ వర్రీ." అని వెళ్ళిపోయింది అపర్ణ. మళ్ళీ ఏదో ఆలోచనొచ్చి వెనక్కి వచ్చింది. ఏమన్నట్టు చూసాడు అమిత్.

"తప్పకుండా వస్తారుగా?" అని అపర్ణ అడిగింది మళ్ళీ అమిత్‌ని.

"తప్పకుండా వస్తానన్నానుగా? వస్తానుగా!" అన్నాడు అమిత్ నమ్మకంగా.

"మీరు రారుగా? రాలేరుగా? ఇది నిజం!" అంది అపర్ణ.

ఈ మాటలు అమిత్‌కి అర్థం కాలేదు.

"వాట్ హేపెండ్ టు యు?" అన్నాడు అమిత్ కంగారుగా.

"వాటా, నా తలకాయ్! ఎలా వద్దామనుకున్నావ్ బడుద్దాయ్.. సారీ, ఇడియట్ గారూ?" అంది అపర్ణ.

తిట్లు, పర్వం వచ్చేసిందేమిటి? ఎవరిచ్చారీమెకింత లిబర్టీ? అనుకున్నాడు అమిత్. అడిగేద్దామనుకున్నా ముందుగా ఆ అసలు విషయమేమిటో తెల్సుకోవాలనుకున్నాడు. అందుకే, "ఎలా ఏంటి, నా అందాల హీరోహోండా టు టైర్ వాహనరాజంపై" అన్నాడు అమిత్.


"అది కాదు మహానుభావా, తమకీ తిట్లు చాలవ్.. మా ఇంటి అడ్రస్ మీకు తెలుసా?" అంది అపర్ణ చిన్నపిల్లాణ్ణి టీచర్ బెదిరించినట్టుగా.

అప్పుడు అర్థమయింది పాయింట్. ఎందుకు తిట్టావంటే మరికొన్ని పడతాయని కామ్‌గా అడ్రస్ నోట్ చేసుకున్నాడు అమిత్.

అలా అపర్ణ మళ్ళీ వచ్చి అడ్రస్ ఇవ్వకపోతే, ఆ సండే అంతా 'మండే ఎండల విజయవాడ డే' అయిపోయేదనుకున్నాడు అమిత్.

ఆ ఆదివారం రోజూ కంటే ముందు లేచి, రోజు కంటె ముందు రెడీ అయ్యి, అనుకున్న సమయం కంటె ముందే అపర్ణ ఇంటికి వెళ్ళాడు అమిత్.

అమిత్ గురించి అపర్ణకి, లేదా అపర్ణ గురించి అమిత్‌కి.. తెలిసింది చాలా తక్కువ. ఒకరి బ్యాక్‌గ్రౌండ్ మరొకరికి తెలియదు. తెలుసుకోవాలని ప్రయత్నించనూ లేదు. ఒకరి మీద మరొకరికి ఆకర్షణ. ఎంత ఎక్కువంటే ఈ విషయాలు తెలుసుకోవాలన్న ఆలోచన ఆ ఇద్దరిలోనూ కలగలేదు.




అపర్ణ ఉంటున్న ఇల్లు చిన్నదే. అయినా చాలా అందంగా వుంది. చుట్టూ చిన్న గార్డెన్. ఉత్తమ అభిరుచికి అద్దం పడుతోంది అనుకున్నాడు అమిత్. అతడు కాలింగ్ బెల్ నొక్కటమే ఆలస్యం, అపర్ణ వెంటనే వచ్చి తలుపు తీసింది.

"స్వాగతం!.. సుస్వాగతం!... మీ దారి అంతా పూల వర్షం కురిపించటానికి మా గార్డెన్‌లో పూసిన పూలు చాలవు. కాబట్టి మా స్వాగతవచనాలనే తమరు పూల వర్షంగా భావించుకొన కోరుతున్నాం ఇట్లు మీ కొలీగ్ అపర్ణ." అంది అపర్ణ నవ్వుతూ.

మంచి మూడ్‌లో వుంది పొద్దుటే.. ఇంకెన్ని జోక్‌లేస్తుందో అనుకున్నాడు అమిత్ చాలా కంగారుగా.

"అతిథి పూజకి పూలైదొందలైనా, ఒకే ఒక్కటైనా ఒక్కటే. పరిమాణం కంటె ప్రధానం భక్తి భావమొక్కటే." అన్నాడు అమిత్ నవ్వుతూ.

"అలాగా? ఈ దేవరహస్యం ఇప్పటిదాకా ఎవరూ చెప్పనేలేదే. ధన్యోస్మి! ధన్యోస్మి!" అని కళ్ళు అందంగా చక్రాల్లా తిప్పి నవ్వేసింది అపర్ణ.

"అది సరేగాని, తమరు అన్నీ ఇలాగే 'భావించుకొన కోరుతున్నాం.. అని సరిపెట్టేసుకొనమందురా? అదే, ఆ కాఫీలు.. ఇతరత్రా విషయాలలో..' అన్నాడు అమిత్ నవ్వుతూ.

"తమకా భయం అవసరం లేదు స్వామీ. ఇది కేవలం పుష్పస్వాగతం వరకే పరిమితం." అని మరింత అందంగా నవ్వేసింది అపర్ణ.

అమిత్ వచ్చి హాల్లో కూర్చున్నాడు. టీవీలో ఏవో పాత హిందీ ఫిల్మ్ సాంగ్స్ వస్తున్నాయి. అమిత్ ఏం మాట్లాడుతాడో చూద్దామని అపర్ణ వెయిట్ చేస్తున్నది. మౌనం వాళ్ళ మధ్య కొన్ని క్షణాలని ఆరగించింది.

"ఇంట్లో ఎవరూ కనిపించటంలేదు. ఇల్లు చిన్నదైనా మీ ఒక్కరికి అయితే పెద్దదే." అన్నాడు అమిత్ ఇంట్లోకి తొంగి చూస్తూ.

"మీలా నేనూ లోన్లీ బర్డ్‌ని కాను. ఇంట్లో నేనూ అక్క వుంటున్నాం. అలా తొంగి చూట్టమేమిటి? అక్క ఇంట్లో వుంటే మీకు పరిచయం చేయనా? ఇప్పుడే అరగంట ముందు మార్కెట్‌కి వెళ్ళింది. వచ్చేస్తూ వుంటుందేమో." అంది అపర్ణ.

"మరి మీ మమ్మీ డాడీ? వాళ్ళూ మార్కెట్‌కి వెళ్ళారా?" అన్నాడు అమిత్ ఫన్నీగా. తను అడిగింది ఫన్నీ విషయం కాదని తెలియక.

"వాళ్ళు ఫ్లైట్ క్రాష్‌లో పోయారు అయిదేళ్ళ క్రితం." అంది అపర్ణ. అప్పుడామె కళ్ళలో కదిలిన బాధ అమిత్‌కి స్పష్టంగా కనిపించింది.

"సారీ.. బాధ కలిగించే విషయాలు గుర్తు తెచ్చాను." అన్నాడు అమిత్. ఇంత బాధని గుండెల్లో దాచుకొని నవ్వే ఆమెని ఆరాధనగా చూస్తూ.

"ఇట్సాల్ రైట్." అంది అపర్ణ. మళ్ళీ నార్మల్ అయిపోయింది.

ఇద్దరూ కాసేపు ఏవో కబుర్లు చెప్పుకున్నారు.

అపర్ణ అకస్మాత్తుగా గట్టిగా, "ఇడియట్!" అంది.

అమిత్ తుళ్ళిపడ్డాడు ఈ ఆలాఫెసడన్ ఖితా బుకి. తనేం తప్పు చేసాడో, పాపం అతడికి అర్థమై చావలేదు.

"సారీ, మిమ్మల్ని కాదు. ఈ బహుమతి శ్రీశ్రీశ్రీ శ్రీలత అనబడే మా అక్కకి లెండి." అంది అపర్ణ.

"అంటే ఈ బహుమతిని మీ అక్కకి నేను చేర్చాలా?" అన్నాడు అమిత్.

"అలాంటి సాహసం చేయకండి." అంది అపర్ణ నవ్వుని నమిలి మింగేస్తూ.

మరి మూడు నిమిషాలు ఎదురు చూసింది అక్క కోసం అపర్ణ. సహనం సారీ అని మొరాయిస్తుండగా అపర్ణ ఎదురుచూపుకి వందనం పెట్టి, "ఇక మా అక్క కోసం ఎదురు చూడ్డం 'దడిగా' వ్యవహారమే. ఉండండి, మీకు నేనే కాఫీ పెట్టి తెస్తాను." అంది అపర్ణ.

"వెళ్ళే ముందు ఒక సందేహం తీర్చి వెళ్ళండి. ఆ 'దడిగా' వ్యవహారం అంటే ఏమిటి?" అన్నాడు అమిత్.

"ఓహ్ అదా? మీరు మనసులో పది సార్లు గానీ, లేదా వంద సార్లు గానీ 'దడిగా' పదాన్ని గబగబా తిరగేసి చదువుకుంటూ వుండండి, మీకే తెలుస్తుంది. ఈ లోపల మీకు డెఫినిట్‌గా కాఫీ నేనే పెట్టి తెచ్చేస్తాను." అంది అపర్ణ.

"ఈ డెఫినిట్‌గా అంటే ఏమిటి? కాఫీ పెట్టటంలో డెఫినిట్ మరియు ఇండెఫినిట్ అని రెండుంటాయా?" అన్నాడు అమిత్.

"మీరు ఎల్.కె.జి. కూడా పాసవలేదేమోనని నాక నుమానం. ఇన్ని సందేహాలా? ఈ డెఫినిట్, ఇండెఫినిట్ ఎందుకుండవ్? మా ఇంట్లో ఒక కిచెనుంది.. మా అక్కాయ్ యేలే కింగ్‌డమది.. ఇలా నేను పాడుకుంటూ కాఫీ పెట్టే ప్రయత్నం చేస్తాను. దాన్లో అన్నీ సరైనవి పడితే అవుతుందది కాఫీ.. లేకపోతే మాఫీ." అంది అపర్ణ నవ్వుని మధ్యలోనే ఆపేస్తూ.

హాల్లో ఒక బుక్స్ ర్యాక్. రకరకాల ఇంగ్లీష్ ప్లస్ తెలుగు నవలలు. వాటి పక్కన ఒక చిన్న ఫోటో ఆల్బం. అమిత్ కుతూహలంగా ఆ ఆల్బం తిరగేసాడు. దానిలో ఎక్కువ ఫోటోలు అపర్ణ, శ్రీలతవే. పోలికల్ని బట్టి ఆమె అపర్ణ అక్క శ్రీలత అనుకున్నాడు. శ్రీలత ఫోటోని చాలాసేపు చూసాడు అమిత్. అలా చూస్తూ ఏవేవో ఆలోచనల్లోకి వెళ్ళిపోయాడు అమిత్.

తర్వాత రెండేళ్ళ పాపని ఎత్తుకుని వున్న అపర్ణ ఫోటో మీద అమిత్ దృష్టి పడింది. ఆ పాప అచ్చం శ్రీలతలా వుంది అనుకున్నాడు. ఆ పాప మీద తన మనసులో కలిగిన ఆకర్షణకి, శ్రీలత మీద తన మనసులో పుడుతున్న కోరికకి అమిత్ ఒక క్షణం విభ్రాంతి చెందాడు. మనసుని కంట్రోల్ చేసుకునే ప్రయత్నం చేసాడు. కాని అమిత్ మనసు వరద నీరులా పరవళ్ళు తొక్కుతున్నది. దాన్ని ఆపే శక్తి తనకి లేదనిపించింది అమిత్‌కి. ఇంతలో అపర్ణ ఒక కప్పు కాఫీ తెచ్చి టీపాయ్ మీద పెట్టింది. పాప ఫోటో చూస్తున్న అమిత్ ఫీలింగ్స్‌ని స్టడీ చేస్తున్నది.

"ఆ పాప ఎవరనుకుంటున్నారా? నా పాపే. దాని పేరు మానస." అంది అపర్ణ.

"మీకు పెళ్ళయిందా? మీరు నాకు ఆ విషయం చెప్పనేలేదే?" ఆశ్చర్యంగా అడిగాడు అమిత్.

"పెళ్ళి అయితే కదా చెప్పటానికి? పెళ్ళి కాకుండా పిల్లలు వుండటం గురించి మీరెప్పుడూ వినలేదా?" అంది అపర్ణ అతడి కళ్ళలోకి చూస్తూ.

డేర్ డెవిల్.. డెవిలిష్ థింకింగ్.. అనుకోలేదు అమిత్. భారతదేశం నేలమీద పుట్టిన ఏ ఆడపిల్లా ఇలా ఆలోచించలేదు, దీనిలో ఏదో ఆంతర్యం, అంతరంగం దాగి వున్నాయ్, అవేమిటో నేను తెలుసుకుతీర్తాను. అనుకున్నాడు అమిత్.

"ఇలా మాట్లాడేది ఈ అపర్ణేనా అని అనుకుంటున్నారా?" అంది నిగూఢంగా, నర్మగర్భంగా అపర్ణ.

ఒక క్షణం నిరుత్తరుడయ్యాడు అమిత్. ఆమె చెప్పేది అబద్ధం అనిపించింది. అపర్ణ చెప్పకనే ఎన్నో విషయాలు అమిత్ గ్రహించగలిగాడు.


మనిషి సర్వశక్తిమంతుడు కాదు. మానవ జీవితం అదుపులేని పరిస్థితుల అనిశ్చిత నౌకాప్రయాణం. తప్పు చేయని నిప్పులాంటి స్త్రీకి కూడా తలవంపులు, చేదు అనుభవాలుంటాయి. కషాయంలా దిగమింగక తప్పదు. మనసుని కృంగదీసే జ్ఞాపకాలుంటాయి. కాలం మరుపు పొరల క్రింద వాటిని పూడ్చక తప్పదు. అమిత్‌కి అపర్ణలాంటి వారిమీద సానుభూతి కలిగించే నిజాలు తెలుసు. మనిషి దౌర్బల్యం గురించి తెలుసు.

"అమిత్.. మనం మన చుట్టూ గీసుకున్న వలయాలు వాటంతటవే పెరగవు. మనమే వాటిని చెరిపి, కొత్తవి గీసుకోవాలి. నా మాటలతో మీ మనసుని గాయపర్చి వుంటే, సారీ. క్షమించండి" అంది నిస్సహాయంగా అపర్ణ.

"అపర్ణా.. గాయపడ్డది నువ్వయితే, క్షమాపణా నువ్వే చెప్పాలా? పరిస్థితుల విషవలయంలో చిక్కే చిన్నారి సీతాకోకచిలుకని తప్పుపట్టే సంస్కారహీనుణ్ణి కాను. తప్పొకరు చేస్తే శిక్ష మరొకరికి వేసే సమాజం మనది. రక్షణ కల్పించలేని సమాజం ఆంక్షలు విధించటంలో ఫస్ట్." అన్నాడు అమిత్.

"శభాష్" అని క్లాప్స్ కొట్టింది అపర్ణ అమిత్ అలా వ మాట్లాడ టంతో. అమిత్‌పై ఆమె మనసులో ఆరాధనా భావం కలిగింది.

"ఇంతకీ మానస ఎక్కడ? చాలా స్వీట్‌గా వుంది." అన్నాడు అమిత్.



## కార్తీకదీపం

కార్తీక పౌర్ణమి రోజు దీపాలు పట్టుకుని మహిళలందరూ నదిలో దీపాలు వదలడం మన ఆచారం. అయితే థాయ్‌లాండ్ ప్రజలు కూడా కార్తీక పున్నమినాడు నదీ దేవతకు కృతజ్ఞతలు చెప్పుకుంటూ అరటి దొప్పలలో దీపాలు, కొవ్వొత్తులు, పూలు, చిల్లర నాణాలు పెట్టి నదిలో దీపాలు వదలడం ఆచారమట. నిజానికి థాయ్‌లాండ్ ఆచారాలు మన దక్షిణ భారతదేశపు ఆచారాలూ చాలావరకూ కలుస్తాయి. తీవ్రవాదుల దాడులు పెరిగాక అక్కడి ప్రజల్లో భక్తి పెరిగింది. అందుకే ఈ పూజలన్నీ. అంతేకాదు, ఈ ప్రత్యేక పూజలు విదేశీయుల్ని సైతం అమితంగా ఆకట్టుకుంటున్నాయిట.

— శశి





## హిప్నాటిస్టు

''నేను హిప్నాటిస్టును. ఎవరినైనా నా దారికి తెచ్చుకోగలనన్న ధైర్యం ఒకప్పుడుండేది'' అన్నాడు విక్రమ్ దిగులుగా.

''అదేంట్రా! అలా మాట్లాడుతున్నావు? ఇప్పుడేమైందని?'' అడిగాడు సూరిబాబు.

''ఈమధ్యనే నాకు పెళ్లయింది.''

## జోకులు

''జోకులంటే నాకు భలే ఇష్టం. అందుకే ఈ మధ్య పుస్తకాలు చదవడం మానేసా!'' అన్నాడు వాసు.

''చదవకుంటే మరి జోకులెలా తెలుస్తాయి?'' ప్రశ్నించాడు బోసు.


''టీవీలో వచ్చే తలా తోకాలేని జోకులు చూస్తే చాలదూ? మనసారా నవ్వుకోవడానికి!'' చెప్పాడు వాసు.

## చద్దిఅన్నం

''కాంతం! ఎందుకే ప్రతిరోజూ చద్దన్నం పెడతావు?''

''నేను చద్ది తినను. వచ్చే భిక్షగాళ్ళు చద్దన్నమైతే వద్దంటారు. మరి ఎవరు తింటారు చెప్పండి?'' అంది కాంతం.

– ఎద్దుల శంకరనారాయణ
(మదనపల్లె)



"మా తాతయ్య విజయవాడలో వుంటున్నారు. చిన్నప్పటి నుండీ మానస అక్కడే వుంటుంది. సమయం వచ్చేవరకు పంపనని మా తాతయ్య ఖచ్చితంగా చెప్పేసారు.'' అంది అపర్ణ.

స్వీట్‌గా ఉందనటం మాత్రమేనా? దాన్ని కూతుర్ని చేసుకొనే ధైర్యం లేదా? అని అడిగింది ఆమె మౌనం. ఇంతలో శ్రీలత వచ్చింది. ఆమెని పరిచయం చేసింది అపర్ణ. అమిత్ ఆమెనే రెప్ప వేయకుండా చూడసాగాడు. శ్రీలత సిగ్గుపడింది.

అక్క నా కంటె అందంగా వుందా? నేనున్నానని కూడా చూడకుండా అక్కని తినేసేలా చూస్తున్నాడేంటి? అనుకుంది అపర్ణ.

మాటల్లో పడి అమిత్ అపర్ణ తెచ్చిన కాఫీ తాగలేదు. దాని మీద అపర్ణ దృష్టి పడింది.

"మీరు కాఫీ తాగనే లేదు. ఉండండి, కాఫీ వేడి చేసి తెస్తాను'' అంది అపర్ణ.

"మిస్టర్ అమిత్, మీరు ఆ కాఫీ తాగకపోవటం నిజంగానే మీ అదృష్టం.'' అంది శ్రీలత వచ్చే నవ్వుని ఎలాగో పెదాల మధ్య దాచుకుంటూ.


అమిత్ ఆమెనే ఆశ్చర్యంగా చూడసాగాడు. అపర్ణ ఆమెనే కొరకొరా మింగేసేలా చూసింది.

"ఆశ్చర్యపోకండి సార్, మా చెల్లి పాకశాస్త్ర ప్రావీణ్యం తమకి తెలీదు. చెక్కెర కనిపించకపోతే టేబుల్ సాల్ట్ ఉపయోగిస్తుంది. పాలు లేకపోతే వైట్ లిక్విడ్స్ వాడుతుంది. ఒకసారలాగే చేసింది. అప్పటి నుండీ దాన్ని వంటింట్లోకి రానివ్వను. ఫుడ్ కంటె లైఫ్ ముఖ్యం కదండి.'' అంది శ్రీలత.

"శ్రీలతగారూ! షి ఈజ్ గ్రేట్. ఎందుకో తెలుసా? మొత్తం వంటింటి పనంతా తెలివిగా మీ మీదకి నెట్టేసిందిగా!'' అన్నాడు నవ్వుతూ అమిత్.

"అమ్మ స్మార్ట్ డెవిల్, నువ్వింత స్మార్ట్‌వని గుర్తించలేకపోయానే! పద పద, ఇవాళ వంటంతా నువ్వే చెయ్యావే స్మార్ట్గూ!'' అంది శ్రీలత నవ్వుతూ.

ఈ అమిత్ తన కొంపకే నిప్పు పెట్టేసేలా వున్నాడనుకుంది అపర్ణ. అమిత్, నీ పని రేపుందిలే, అక్కదేశ్రీలత అడ్డొస్తుందో చూస్తాగా అనుకుంది. అప్పటికే చేసి వుంచిన ఘుమఘుమలాగే హాట్ హాట్ మసాలా వడలు హాట్‌ప్యాక్‌లోంచి బయటకి తీసి, మూడు ప్లేటుల్లో సర్ది పెట్టింది శ్రీలత.




"పావుగంట మార్కెట్ పనిని గంటకి సాగదీసిన మా స్వీట్ అక్కా, వడలు చేసేనని వెళ్లేటప్పుడు చిన్నమాటైనా చెప్పలేదేం?'' అంది అపర్ణ.

"అతిధులు రాకుండా గృహస్థులు తినరాదే చిన్నారీ! అందుకే చెప్పలేదు. ఐ యామ్ సో సారీ..'' అంది శ్రీలత చిలిపిగా నవ్వుతూ. అపర్ణ కంటె అందంగా వుండటం మాత్రమే కాక, ఈ శ్రీలత అంతకంటె అద్భుతంగానే మాట్లాడేస్తున్నదే అనుకున్నాడు మనసులో అమిత్.

వడలు తినటం ఫినిషయ్యాక అమిత్‌ని చూస్తూ అడిగింది శ్రీలత, "మిస్టర్ అమిత్, మీరు చారులేగా. భోంచేసే వెళ్ళండి.''

"ఈ చారులేగా అంటే ఏమిటి?'' అన్నాడు అమిత్.

"అదేనండీ, బ్రహ్మాచారులేగా అని.'' అంది శ్రీలత.

'అబ్బ! ఎంతకి బరితెగించావే శ్రీ... నాకోసం వున్న వాణ్ణి నువ్వు కొట్టేయాలని చూస్తున్నావన్న మాట. అందుకే అన్నారు పెద్దలు... స్త్రీకి స్త్రీయే శత్రువని. అది అక్కయినా కావచ్చునీ అన్నారేమో.' అనుకుంది ఆనందంగా అపర్ణ. అదే అక్క శ్రీ మీద అపర్ణకున్న అపారమైన ప్రేమకి నిదర్శనం.

"వడలు తిన్నావుగా? కిచెన్‌లోకి వెళ్లి, వంట ప్రారంభించు. క్విక్ క్విక్... అమిత్ ఈరోజు మనింట్లో భోంచేస్తారు.'' అంది శ్రీలత ఉత్సాహంగా.

వంటింట్లోకి వెళ్తూ, 'ఎన్నాళ్ల తర్వాత ఆమెలో ఈ ఆనందం చూస్తున్నాను. జీవితాంతం శ్రీలత పాపకి తను తల్లినైనా పర్వాలేదు, అక్కలో ఈరోజు చిగురించిన ఈ ఆనందం ఇలాగే కలకాలం వుంటే చాలు, నీ దర్శనం చేసుకుంటా గోవిందా!' అనుకుంది అపర్ణ మనసులోనే. శ్రీలత ఫ్లాష్ మెదిలింది అపర్ణ మదిలో. అప్పుడు శ్రీలత ఎంఏ ఫైనల్‌లో వుంది. ఒక ఫ్రెండ్ మ్యారేజ్‌కి విజయవాడ వెళ్ళింది. తెల్లవారు జామున మ్యారేజ్. ఆ సాయంత్రం ఫ్రెండ్స్ అంతా సినిమా ప్రోగ్రాం వేసుకున్నారు. ఆ సినిమా శ్రీలత చూసిందే. అందుకే వాళ్లతో సినిమాకి వెళ్లలేదు. డైరెక్ట్‌గా మ్యారేజ్ హాల్‌కి వస్తానని ఫ్రెండ్స్‌కి చెప్పింది. వాళ్ళు అలా వెళ్లగానే శ్రీలత వంటరిగా విజయవాడ రోడ్ల మీద తిరగసాగింది. సరదాగా.

దారి తప్పిన శ్రీలత ఏలూరు రోడ్డు నుంచి, ఆ రోడ్డు, ఈరోడ్డు అంటూ తిరుగుతున్నది. రాత్రి తొమ్మిది అవుతూ వుంది. అయినా ఆమెని ఎవరూ గమనించి చూడలేదు. ఏమీ అడగలేదు. ఆమె కూడా ఎవరినీ ఏమీ అడగలేదు. తనకి కావలసిన రోడ్డుని తనే వెదికి పట్టుకోవాలని ఆమె ప్రయత్నం.

ఇంతలో వర్షం వార్నింగ్ లేకుండా వచ్చేసింది. తడిచిపోతానన్న భయంతో గబగబా ఒక ఇంటి అరుగు మీద నిలబడింది. వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తోంది. మరొకసారి అయితే ఆ వానకి చాలా ఆనందించేదే. కాని ఆ సమయంలో అది శ్రీకి చిరాకు తెప్పించింది. అక్కడ నిలబడటం సాధ్యపడేలా లేదు. ఆ ఇంటి తలుపులు తెరిచి వున్నాయి. ఇంత వరకు ఆ సంగతి శ్రీలత గమనించనే లేదు.

"ఏమండీ? లోపల ఎవరండీ?'' అని శ్రీలత పిలిచింది. కాని ఎవరూ ఆమె పిలుపుకి సమాధానం

ఇవ్వలేదు. వర్షం చప్పుడు. గాలి హోరు.

వర్షం మరింత పెరిగింది. ధైర్యం చేసి ఆమె లోపలికి వెళ్లక తప్పలేదు. అప్పుడే కరెంటు పోయింది. లోపల చీకటి. అంత వరకు ఆమెని మౌనంగా గమనిస్తున్నవి రెండు కళ్ళు, గబాలున తలుపు మూసాయి. ఏం జరుగుతున్నదీ శ్రీలతకి తెలిసే లోపలే ఆక్రమించుకుంది ఒక పురుష శరీరం ఆమెని. ఆమె అరుపులు అరణ్యరోదన అయింది.

అతన్ని చంపాలన్నంత ఆవేశం. ఆ చీకట్లోనే అతని మీదకి దూకింది శ్రీలత. పూల చెండు కరుకు బాకు కాలేదని గ్రహించలేకపోయింది. గట్టిగా ఆమెని వెనక్కి తోసాడు అతడు. ఆ చీకట్లో ఆమె తల వెళ్ళి గోడకి తగిలింది. ఆమెకి స్పృహ తప్పింది.

మెలకువ వచ్చేసరికి మ్యారేజ్ హాల్ దగ్గర వుంది శ్రీలత. ఆమె స్పృహ తప్పినప్పుడు అతడు ఆమె హ్యాండ్ బ్యాగ్‌లోని వెడ్డింగ్ కార్డ్ చూసాడు. ఆమెని ఒక రిక్షాలో తీసుకు వెళ్ళి, మ్యారేజ్ హాల్‌కి దగ్గరగా ఆపించి, పెళ్లికూతురు తండ్రిని పిలవమని రిక్షావాణ్ణి పంపించాడు. పెళ్లికూతురు తండ్రి అక్కడకి వచ్చేసరికి అతడు అక్కడ నుంచి జారుకున్నాడు. ఏం జరిగిందీ గ్రహించినా, పెళ్ళి ఇంట్లో గొడవ అవుతుందని భయపడి, పెళ్లికూతురు తండ్రి ఈ విషయం ఎవరికీ తెలియనివ్వలేదు. ట్రైను ఎక్కేవరకు శ్రీలత నోరు విప్పకుండా జాగ్రత్తపడ్డాడు. నోరు విప్పినా లాభం లేదని శ్రీలతకి తెలుసు. ఆ వీధిని గానీ, ఆ ఇల్లుని గానీ శ్రీలత గుర్తు పట్టలేదు. ఇక తను ఏమి సాధించగలదు? అని నీరుకారిపోయింది శ్రీలత. ఆ సమయంలోనే పేరెంట్స్ యాక్సిడెంట్‌కి గురి కావటం, విషయం తెలిసాక తాతయ్య అబార్షన్ చేయించుకోమని ఎంత చెప్పినా శ్రీలత ఒప్పుకోలేదు. ఈ ప్రపంచంలోకి వచ్చే ప్రాణిని ఆపే హక్కు తనకి లేదని ఆమె వాదన. ప్రాణం తీసే హక్కు నాకు లేదు, పైగా నేను తల్లిని అంది. వంటింటిలో వంట పనులు చూస్తున్న అపర్ణ మనసులో, శ్రీలత జీవితంలోని ఈ సంగతులన్నీ మెదిలాయి. ఆమె జీవితం ఇలా అయిందని తను బాధపడటం తప్ప ఏమీ చేయలేకపోతున్నానన్న ఆలోచన అపర్ణ మనసుని తొలిచేస్తుంది ఈ ఆలోచన వచ్చిన ప్రతిసారీ.

"అవునండీ? మానస నా కూతురే. జరిగిందది. దాని తండ్రి ఎవరో దానికీ, నాకూ తెలీదు." అంది శ్రీలత ఇంకిపోయిన కన్నీళ్ళు మరిచి.

"ఆ రోజు నీ జీవితంతో ఆడుకున్నవాణ్ణి నేనే. మానస తండ్రిని నేనే." అన్నాడు అమిత్.

"జోక్ చేస్తున్నారా? మీరేంటి? ఆ పని చేయటమేమిటి? నో..నో.. అబద్ధాలైనా అతికేటట్టు వుండాలి." అంది నవ్వుతూ శ్రీలత.

"నిజం శ్రీ.. నన్ను క్షమించు. ఆ రోజు ఆ వెధవ పని చేసింది నేనే. అది మా తాతయ్య ఇల్లు. హాలీడేస్‌లో అక్కడకొచ్చాను. ఆ రోజు అమ్మమ్మ, తాతయ్య ఒక మ్యారేజ్‌కి రాజమండ్రి వెళ్లారు. అలా దొరికిన ఏకాంతంలో నేనా తప్పు చేసాను.." అంటూ ఏవేవో చెప్తున్నాడు అమిత్.

"తప్పు చేసినవారెవరూ తప్పు ఒప్పుకోరు. అదీ ఇన్నేళ్ళ తరువాత. నేనే ఆ నేరం చేసానని అంటూ మీరు మీ ఉదార స్వభావాన్ని చూపిస్తున్నారు. చాలా అద్భుతంగా మీరు నటిస్తున్నారు. నన్ను ఊరడించాలని మీ తపన. చాలా థాంక్స్." అంది శ్రీలత అమిత్ కళ్ళలోకి డీప్‌గా చూస్తూ.

"శ్రీ... నువ్వు నా మాటలు నమ్మటం లేదు. లేకపోతే నన్ను అసహ్యించుకుంటావ్. అసహ్యించుకున్నా పర్వాలేదు శ్రీ... నువ్వు నా మాటలు నమ్మితే చాలు. నాదానివైతే చాలు. ఆ రోజు నుంచీ నీకోసం నేను ఎంతో వెదికాను. కాని నీ ఆచూకీ తెలుసుకోలేకపోయాను. నీ స్నేహితురాలు తండ్రిని ఎన్నోసార్లు అడిగాను. తెలీదన్నాడాయన. శ్రీ.. ఐ లవ్ యు.. ఐ లవ్ యు.." అంటూ ఆమెని ఆవేశంగా కౌగిలించుకున్నాడు అమిత్.

శ్రీలత గబాలున ఆ బిగి బాహువుల నుండి తప్పుకొంది. జారే పైటను సర్దుకుంది. అతడి నుంచి తప్పుకొనే లోపలే ఒక వేడి ముద్దుని ఆమె రుచి చూడక తప్పలేదు. "తప్పు చేసినవారెవరో అయితే ఆ తప్పుని మీ మీదేసుకుంటూ గొప్పగా నటించేస్తున్నార్ సార్.. చివరికి రొమాన్స్‌లో కూడా. నన్ను ఏదో పోగొట్టుకున్నది తిరిగి పొందానన్న తృప్తిని కొని తెచ్చుకోమంటారు. మీ ప్రయత్నమదేగా? వండర్‌ఫుల్.." అంది శ్రీలత.

అయితే అతడి కళ్లలో కనిపిస్తున్నది ప్యూర్ లవ్ అని శ్రీలత గుర్తించ గలిగింది. ఆ రోజు అలా చేసిన వాడు ఇతడే అని నమ్మలేదు. అలాంటి వ్యక్తి ఎన్నడూ ప్రేమించలేడు అనుకుంది శ్రీలత. వంటింట్లోంచి ఇదంతా చూస్తున్నది అపర్ణ. ఆమె కళ్ళు వర్షించాయి. అవి ఆనందబాష్పాలు.

ఆ నెలలోనే శ్రీలత అమిత్‌కి అర్ధాంగి అయింది. అయితే తొలి రాత్రి అమిత్ కౌగిలి తనకి సుపరిచితమైనదిగా వుందేమిటన్న ఆలోచనలో పడ్డది శ్రీలత. అయితే, వెంటనే ఆ ఆలోచనని ఆమె సమూలంగా తన మనసు నుంచి తుడిచేసింది. అప్పుడామె మనసు ఎంతో తేలికపడింది.

మనిషి సుఖానికి ఇబ్బంది పెడుతూ, మనసులో ముల్లులా దిగే నిజాలు కూడా అబద్ధాలే కావాలనుకుంది శ్రీలత.

అమిత్ కౌగిలి తనకి సుపరిచితం అన్నది అబద్ధం, నిజం కాదు అని గట్టిగా అనుకుంది మనసులోనే శ్రీలత. ★



## లక్కీ లారా

సినిమా రంగంలో ఛాన్స్‌లు వెతుక్కుంటూ వస్తాయి. లారాదత్తా లక్కీ ఛాన్స్ కొట్టేసింది. విక్కీ నిహ్‌లానీ కొత్త చిత్రం 'బాంబే సే ఆయా మేరా దోస్త్'లో ఆమె హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి బిగ్ బి తనయుడు అభిషేక్ బచ్చన్ హీరో. కరిష్మా కపూర్‌ని ముందు హీరోయిన్‌గా అనుకున్నా, చివరి నిముషంలో ఆమె తిరస్కరించిందిట. అభిని పెళ్లాడుతున్న కరిష్మా తన కెరీర్‌ని పక్కనపెట్టి భర్త నటన పైనే తన దృష్టిని కేంద్రీకరిస్తోంది. నటనకి సంబంధించి కాబోయే భర్తకి చేదోడు వాదోడుగా ఉంటూ మంచి భార్యగా మారాలనుకుంటోంది. కరిష్మా కాదన్న పాత్రని చేజిక్కించుకుని లాభపడ్డానంటోంది లారా. ఆమె టాలెంట్‌తో సినిమా సక్సెస్ అయితే ఇటు లారాతోపాటు కరిష్మా కూడా ప్రయోజనం పొందుతుంది. కాదంటారా?

